దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 19: దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. సత్తుపల్లిలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్న సీపీఎం ఖమ్మం జిల్లా 22వ మహాసభలకు పరిశీలకులుగా హాజరైన తమ్మినేని గురువారం విలేకరులతో మాట్లాడారు. దళితుల వెనుక బాటుతనాన్ని, అంటరాని తనాన్ని ప్రశ్నించి, తన జీవితాన్ని బడుగు, బలహీన వర్గాలకు అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. అమిత్‌షా అంబేద్కర్‌ను పలుచన చేస్తూ వ్యాఖ్యలు చేయడం, వాటిని ప్రధాని మోదీ సమర్థించడాన్ని ఖండించారు. హోంమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బీ.వెంకట్, పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కారేపల్లి, డిసెంబర్ 19: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఉమ్మడి ఖమ్మం జిల్లా అంబేద్కర్ సేన కన్వీనర్ పప్పుల నిర్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో నడిచే కోట్లాది మంది ప్రజలను అమిత్‌షా తన వ్యాఖ్యలతో బాధించారన్నారు. దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా రత్నతారకరాజన్న

పెనుబల్లి, డిసెంబర్ 19: ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కటుకూరి ఐజాక్ రవి కుమారుడు కటుకూరి రత్నతారకరాజన్న నియమితులయ్యారు. తెలిపారు. తనకు జాతీయ స్థాయిలో పదవీ బాధ్యతలు ఇచ్చినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. రాజ్యాంగ బద్ధంగా మానవహక్కుల విధులను, ఉద్దేశాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

మందులు అందుబాటులో ఉంచాలి

ముదిగొండ, డిసెంబర్ 19: ఆస్పత్రుల్లో మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని డీఎంహెచ్‌వో కళావతి బాయి అన్నారు. ముదిగొండలోని పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆమె గురువారం సందర్శించారు. తొలుత ఆస్పత్రి ఆవరణను పరిశీలించి వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్, డెలివరీ రూమ్, వ్యాక్సిన్ రూమ్‌లను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాక్సినేషన్ అధికారి చందు నాయక్, వైద్యాధికారి అరుణాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలతో జీవితం దుర్భరం

సత్తుపల్లి, డిసెంబర్19: చెడు వ్యసనాలు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత పక్కదారి పట్టిస్తాయని, దీంతో జీవితం దుర్భరంగా మారుతుందని మహిళా శిశు సంక్షేమ బాలల పరిరక్షణ విభాగం ప్రొడక్షన్ ఆఫీసర్ సోని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురువారం విశ్వశాంతిస్కూల్, టాలెంట్‌స్కూల్, మిరాకిల్ మైండ్స్ పాఠశాలల్లో 'చిన్నారులతో ముచ్చట్లు' అనే కార్యక్రమం నిర్వహించారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లల్లో శరీర మార్పులతో పాటు, మానసిక ఎదుగుదల పెంపొందించేలా మంచి స్పర్శ– చెడు స్పర్శ అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ అనిత, ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన వైద్యులు

బోనకల్లు, డిసెంబర్ 19: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ చిరునోముల, గోవిందాపురం–ఎల్, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను గురువారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌సెంటర్ వైద్యులు మొగన్, మాలతి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ మూడుసెంటర్లలో డయాబైటిక్ వ్యాధిగ్రస్తులకు సరఫరా అవుతున్న మందులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ పీవో రామారావు, డాక్టర్ స్రవంతి, సీహెచ్‌వో శ్రీనివాసరావు, హెచ్‌ఈవో సత్యనారాయణ, రమేశ్, ఎన్‌సీడీ జిల్లా సూపర్‌వైజర్ ఉదయశ్రీ, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, డాక్టర్ కావ్య పాల్గొన్నారు.

'సెయింట్ విన్సెంట్' హైస్కూల్‌లో 'స్పెల్‌బీ'

స్పెల్‌బీలో పాల్గొన్న విద్యార్థులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 19: స్థానిక సెయింట్ విన్సెంట్ హైస్కూల్‌లో సెమీక్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్పెల్‌బీ కాంపిటేషన్‌ను గురువారం నిర్వహించారు. ప్రథమ బహుమతి ఎం విద్యాభారతి, ద్వితీయ ఏ కార్తీకేయ, తృతీయ ఏ నాగపావని సాధించారు. కార్యక్రమంలో ఫాదర్ మాథ్యూ, ఫాదర్ జమీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

మధిర రూరల్, డిసెంబర్ 19: ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషలాఫీసర్ ఏ శ్రీనివాసరావు సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని దెందుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని కోరారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామకార్యదర్శి బండి నాగేంద్రబాబు, బిల్ కలెక్టర్ మరియమ్మ, అంగన్‌వాడీ టీచర్ గుర్ర స్వరాజ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దర్శి రాణి, W/o. నాగేశ్వరరావు, వయస్సు** : 38 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-49, వంగపీడు, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్రయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు వారికి చెందిన మధిర సబ్ రిజిస్ట్రారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ వంగపీడు గ్రామ రెవిన్యూ రికార్డునకు చెందిన వంగపీడు గ్రామ పంచాయితీలో ఏరియాలోని వంగపీడు గ్రామమందుగల (ఎస్ఎస్‌మెంట్ నెం. 55) ఇ.నెం. 1-36గా గల ఆర్.సి.సి. డాబా నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 250 ఉ, రేకుల గృహము నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 179లు, ఆర్.సి.సి. టాయిలెట్స్ నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 35లు, ఇందులో గల కరెంటు మీటరు, నీటిపంపు, యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం చ॥గ॥ 250లు, **డాక్యుమెంట్ నెం : 3283/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు**: గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం**: దర్శి నాగేశ్వరరావు గారి ఇల్లు, **పడమర** : దర్శి ఏబు & కయోను గార్ల ఇండ్లు, **ఉత్తరం** : దర్శి నాగరాజు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542ఠక

భూతగాదాల్లో ఆరుగురికి రిమాండ్

కూసుమంచి, డిసెంబర్ 19: మండలంలోని నాయకన్‌గూడెం సరిహద్దు మోతె మండలం సింగరేణి పల్లివారులో 2.19 ఎకరాల వ్యసాయ భూమి కోర్టులో కేసు ఉండగా ఇరు వర్గాలు ఈనెల 12న గొడవ పడగా ఇరు వర్గాలకు చెందిన 9 మందికి గాయాలయ్యాయి. నాయకన్‌గూడేనికి చెందిన కందుల రాజా ఆయన తండ్రి శ్రీరాములు,అశోక్ మరో వర్గానికి చెందిన శనగ శ్రీను, వీరబాబు, చౌడం మధును గురువారం అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఏస్సై శ్రీధర్ చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకం

సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, వనజీవి రామయ్య దంపతులతో లక్ష్మీనారాయణ

ఖమ్మం రూరల్, డిసెంబర్ 19: దేశాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని సీబీఐ మాజీ జాయింట్ డైరక్టర్, జేడీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని పాన్నెకల్ శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేడీ మాట్లాడారు. ప్రతి విద్యార్థిలో ఒక విశిష్టమైన సామర్థ్యం ఉంటుందని, అది సందర్భానుసారంగా ప్రదర్శించిన సమయంలో సమాజానికి, దేశానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందన్నారు. అయితే విద్యార్థుల ఏకాగ్రత ఈ దశలో ఎంతో అవసరమని, ఏకాగ్రతను సరైన మార్గంలో ఉంచుకోవడం ద్వారా అసాధారణ ఫలితాలు సాధించవచ్చన్నారు. సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ఫెస్టు–2024 నిర్వహించడం ద్వారా చదువుతో పాటు విద్యార్థులకు సామాజిక బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధూర్, డీన్ వర్మ, ఏజీఎంలు సీహెచ్ బ్రహ్మం, గోపాలకృష్ణ, జీ ప్రకాశ్, సుదర్శన్, మురళికృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వనజీవి రామయ్యను కలిసిన లక్ష్మీనారాయణ

పద్మశ్రీ వనజీవి రామయ్యను సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జేడీ లక్ష్మీనారాయణ కలిశారు. గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని రామయ్య ఇంటికి వచ్చి రామయ్య దంపతులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో నాటిన ఎర్రచందనం మొక్కలను చూపించారు. నిస్వార్థంగా దశాబ్దాలుగా కోట్లాది మొక్కలను పెంచుతున్న రామయ్య నేటి తరానికి స్ఫూర్తిగా నలిచారన్నారు. ఆయన వెంట శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత మల్లెంపాటి శ్రీధర్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సీఐడీ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కలిసిన సీఐడీ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

మామిళ్లగూడెం, డిసెంబర్ 19: సీఐడీ పూర్వ జేడీ లక్ష్మీనారాయణ ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను గురువారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ వనజీవి రామయ్య సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

జడ్పీ డిప్యూటీ సీఈవో బాధ్యతల స్వీకరణ

మామిళ్లగూడెం, డిసెంబర్ 19: జడ్పీ డిప్యూటీ సీఈవోగా నియమితులైన కే.నాగపద్మజ గురువారం ఖమ్మంలోని జడ్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత ఇన్‌చార్జి డిప్యూటీ సీఈవో దీక్షారైనా నుంచి బాధ్యతలు తీసుకున్నారు.

బ్యాడ్మింటన్ పోటీలో వర్షిత్‌కు గోల్డ్ మెడల్స్

ఖమ్మం రూరల్, డిసెంబర్ 19: ఈ నెల 17,18 తేదీల్లో ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలలో వరంగల్ క్రాస్‌రోడ్డుకు చెందిన వేమన మెఘా వర్మిత్ గోల్డ్ మెడల్ సాధించాడు. సింగల్స్, డబుల్ మిక్స్‌డ్ విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అదేవిధంగా సింగల్స్‌లో మూడోవ స్థానంలో నిలిచి కాంస్య పతకం దక్కించుకున్నాడు. గురువారం జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్ రెడ్డి వర్షిత్‌కు గోల్డ్ మెడల్స్ అందజేశారు.

సుధీర్ కుటుంబాన్ని పరామర్శించిన లింగాల

మధిర రూరల్, డిసెంబర్ 19: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన నీరుకొండ సుధీర్ తల్లి ఇటీవల మృతి చెందారు. గురువారం జరిగిన దశదిన కర్మకు జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి బొగ్గుల భాస్కర్‌రెడ్డి, నాయకులు కర్నాటి శ్రీనివాసరావు, మంకెన రమేశ్, చావా నరేందర్, కోన నరేందర్‌రెడ్డి ఉన్నారు.

మండల పాలనపై..తహసీల్దార్లు పట్టు సాధించాలి

రెవెన్యూ శాఖ సమీక్షలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం/ మామిళ్లగూడెం, డిసెంబర్ 19: మండలంలో పాలనపై తహసీల్దార్లు పట్టు సాధించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. రెవెన్యూ శాఖ పనితీరుపై కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో అదనపు కలెక్టర్ పీ.శ్రీనివాసరెడ్డితో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, తొలగింపు, ధరణి, ప్రజావాణి దరఖాస్తులు, మీసేవా దరఖాస్తులు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఓటర్ల జాబితా తయారీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి పెండింగ్ దరఖాస్తులను సంక్రాంతి లోపల పరిష్కరించాలని సూచించారు. మండలాల్లో ఉన్న గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, కేజీబీవీలు, మోడల్ పాఠశాలలు, ఇతర పాఠశాలలను, అంగన్‌వాడీ సెంటర్లను తహసీల్దార్లు తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఆక్రమణకు గురైన ప్రైమ్ ల్యాండ్స్‌ను ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. డీఆర్‌వో రాజేశ్వరి, ఆర్‌డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

పరిహార అడవుల పెంపకంపై దృష్టి సారించాలి..

పరిహార అడవుల పెంపకంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. పరిహార అడవుల పెంపకం, అడవుల సంరక్షణ అంశాలపై అటవీ, రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. అటవీయేతర అవసరాల కోసం మళ్లించిన అటవీ భూమికి పరిహారంగా అడవుల పెంపకం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇతర శాఖల జిల్లా అధికారులు సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఎం.రాజేశ్వరి, ఆశాలత, నర్సింహారావు, కే.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

సత్తుపల్లి: అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న తమ్మినేని వీరభద్రం, మధిర అంబేద్కర్ సెంటర్‌లో..

సత్తుపల్లి టౌన్/మధిర, డిసెంబర్ 19 : కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన మతోన్మాద వ్యాఖ్యలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. తక్షణమే బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని సిద్ధారం రోడ్డులో గల ఓ ఫంక్షన్ హాల్ ఎదుట ప్రధాన రహదారిపై సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేపట్టారు. అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం అమిత్‌షా తక్షణమే హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్నారు. మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు వేల్పుల శివ, బొల్లెద్దు రాజేందర్, నీలం రమేశ్ మాట్లాడుతూ అమిషాపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'కేంద్రహోంమంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి'

మామిళ్లగూడెం, డిసెంబర్ 19: పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని జాంబవ వారసులు బాధ్యులు, పలు దళిత సంఘాల ప్రతినిధులు, బీఎస్‌పీ, కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో గురువారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తూ ర్యాలీలు చేశారు. అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మలను దహనం చేశారు.

కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వం

కారేపల్లి, డిసెంబర్ 19: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తుందని సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడు భాగం హేమంతరావు విమర్శించారు. మండలంలోని కారేపల్లిక్రాస్‌రోడ్‌లో జరిగిన కారేపల్లి, కామేపల్లి మండలాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం మతవాదాన్ని తెరపైకి తెచ్చి ప్రజాసమస్యలను గాలికి వదిలివేసిందని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనపై ఏవర్గం కూడా సంతృప్తిగా లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈనెల 26వతేదీన ఖమ్మం నగరంలో సీపీఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, దండి సురేశ్, ఎర్రా బాబు, ఏపూరి లతాదేవి, తాతా వెంకటేశ్వర్లు, ఉంగరాల సుధాకర్, వెంకటకృష్ణ, బొమ్మల కృష్ణ,ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, డిసెంబర్ 19: కేంద్రంలో మోదీ నాయకత్వంలో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ దేశ సంపదను కొల్లగొడుతున్నారని సీపీఐ రాష్ట్ర నాయకుడు బాగం హేమంతరావు ధ్వజమెత్తారు. గురువారం తిరుమలాయపాలెంలో జరిగిన రావూరి బుచ్చిరామయ్య, ఆళ్ల సీతరామయ్య వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే మౌలానా, బత్తుల రాధాకృష్ణ, చీమ రామకృష్ణ, పగిళ్ల వీరభద్రం, ఇంటూరి వెంకటేశ్వర్లు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

'మొగిలయ్య' మృతి పట్ల సంతాపం

ఖమ్మం, డిసెంబర్ 19: జానపద కళాకారుడు మొగిలయ్య మృతి పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం వేర్వేరు ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. బలగం సినిమాలో మొగిలయ్య తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారని, జానపద కళారంగానికి వన్నె తెచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. మొగిలయ్య ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జానపద కళారంగంలో చిరస్మరణీయమైన వ్యక్తిగా మొగిలయ్య పేరు నిలిచిపోతుందని పేర్కొన్నారు.

పోలీసు కుటుంబాల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్

కేక్ కట్ చేస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, డిసెంబర్ 19: పోలీసు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మంలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక పోలీసు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు సీపీ సునీల్‌దత్ హాజరై కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ

ఖమ్మంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 19: సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె పది రోజు గురువారమూ కొనసాగింది. ఈ నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురై మరణించిన హైమావతి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ఆశయ సాధన అయిన ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు విజయ్‌కుమార్, వైవీ రావు, రాంబాబు, మహబూబ్‌పాషా, ఝాన్సీసౌజన్య పాల్గొన్నారు.

వీడియో జర్నలిస్టుకు ఆర్థికసాయం



జాకీర్‌హుస్సేన్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న రాంనారాయణ, తదితరులు

ఖమ్మం, డిసెంబర్ 19: రోడ్డు ప్రమాదానికి గురైన వీడియో జర్నలిస్ట్ జకీర్ హుస్సేన్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ కొంత ఆర్థిక సాయం అందించింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగలడంతో చికిత్స పొందిన జకీర్ ఖమ్మంలోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ మేరకు సంఘం నాయకులు గురువారం ఆయన ఇంటికి వెళ్లి సాయం అందించారు.

'త్రివేణి'లో క్రీడా సంరంభం

క్రీడా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 19: నగరంలోని త్రివేణి పాఠశాలలో గురువారం క్రీడా ఉత్సవాలు ప్రారంభమయ్య